నవభూమి
www.navabhoomi.in
6 | హైదరాబాద్
గురువారం
01 । మే 2025

# పది ఫలితాలలో రెజొనెన్స్ శ్రీనగర్ విజయకేతనం




ఖమ్మం, నవభూమి ఏప్రిల్ 30: స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్ 2024-25 యస్.యస్.సి.ఫలితాలలో విద్యార్థులు అత్యద్భుత ప్రతిభను కనబరిచి 578 అత్యధిక మార్కులతో అత్యుత్తమ ఫలితాలను సాధించి తమ సత్తా చాటారు. యండి.సుమయ ఫిర్దౌస్ 600 మార్కులకు 578, డి.రుష్విణి 577, బి.ప్రతిభ 575, కె.గాయత్రి తన్విష 574, యస్‌కె.అష్రఫ్ 573, డి.శ్రీవల్లి 573, సిహెచ్.హాసిని 572, కె.ప్రణవ్ 571 మార్కులు సాధించారు. 550పైగా 15, 540పైగా 28, 520పైగా 40, 500పైగా 57లతో పాటు అత్యుత్తమ ఉత్తీర్ణతతో మంచి మార్కులను సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ అత్యధిక మార్కులు సాధించి ఉత్తిర్ణులైన విద్యార్థులందరిని అభినందించి వారు భవిష్యత్తులో అత్యున్నతమైన శిఖరాలను అధిరోహించి విజయ దుందుభి మోగించాలని ఆశీర్వదించి, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో మంచి ప్రణాళికతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందంతో విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తుతో పాటు ఉత్తమ ఫలితాలే లక్ష్యంగా బోధన చేపిస్తూ తిరుగులేని విద్యాసంస్థగా నిలిచిందని అన్నారు. పాఠశాల డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను అభినందించి రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ ఉత్తమ ఫలితాలతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్దే ద్యేయంగా నూతన ఆవిష్కరణలకు ముఖద్వారంగా ఉంటూ విద్యార్థులలో మంచి క్రమశిక్షణ, నైపుణ్యాలను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందిచారు.

# నమ్మకంతో కూడిన నాణ్యమైన నిర్మాణాలు చేపట్టాలి

**జిఎంఎ ఇన్ ఫ్రా డెవలపర్స్ కార్యాలయం ప్రారంభం**

**జిఎంఏ ఇన్ ఫ్రా డెవలపర్స్ దినదినాభివృద్ధి సాధించాలి**

**మై హెూమ్ గ్రూప్స్ డైరెక్టర్ జూపల్లి వినోద్ రావు**





**కోదాడ ఏప్రిల్ 30(నవభూమి ప్రతినిధి)** వినియోగదారుల నమ్మకానికి అనుగుణంగా నాణ్యమైన నిర్మాణాలు చేపట్టి నిర్మాణరంగంలో రాణించాలని మై హెూమ్ గ్రూప్స్ డైరెక్టర్ జూపల్లి వినోద్ రావు తెలిపారు. బుధవారం కోదాడ పట్టణం ప్రమీల టవర్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జిఎంఏ ఇన్ ఫ్రా డెవలపర్స్ కార్యాలయాన్ని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సంస్థ ఎండి జాకీర్ హుస్సేన్ తో కలిసి వారు ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో సంస్థ బ్రోచర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ముఖ్యంగా నిర్మాణ రంగంలో రాణించాలంటే నైపుణ్యాలతో కూడిన శ్రామిక శక్తి ముఖ్యమని వినియోగదారుల ఆలోచనలు, నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తూ దినదినాభివృద్ధి సాధించాలన్నారు. గుడిబండ రోడ్డు లో గల తమ కార్యాలయం లో జిఎంఏ సంస్థ వారు నూతన భవనాన్ని పూర్తి నాణ్యతతో నిర్మించి సకాలంలో అందించినందుకు గాను వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండి జాకీర్ హుస్సేన్, అల్తాఫ్ హుస్సేన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌశిక్, రాజశేఖర్, అశోక్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# అక్షయ తృతీయ సందర్భంగా కోదాడలో సందడి

**ఓరుగంటి నారాయణ ధనలక్ష్మి అండ్ సన్స్**

**జ్యూయలరీస్ షో రూమ్‌లో అక్షయ తృతీయ సందడి**



**కోదాడ ఏప్రిల్ 30 (నవభూమి ప్రతినిధి)** అక్షయ తృతీయ సందర్భంగా బంగారం కొనుగోలు దారులతో బంగారం షో రూమ్ లు బుధవారం కళకళలాడాయి. కోదాడ పట్టణంలో అతిపెద్ద షో రూమ్ అయినా ఓరుగంటి నారాయణ ధనలక్ష్మి అండ్ సన్స్ జ్యూయలరీస్ అండ్ డైమండ్స్ షో రూమ్ లో ఎంత బంగారం కొంటే అంత వెండి ఫ్రీ అంటూ ప్రత్యేకమైన ఆఫర్ పెట్టడంతో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బంగారాన్ని కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు ఓరుగంటి వెంకట బ్రహ్మం, రాము, నవీన్ కుమార్, నిఖిల్ లు మాట్లాడుతూ తాము గత 20 సంవత్సరాలుగా కోదాడ పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు నూతన డిజైన్లతో వజ్రాలు, బంగారం, వెండి ఆభరణాలు అందిస్తూ వినియోగదారుల నమ్మకాన్ని, ఆదరణను పొందుతున్నామని తమను ఆదరిస్తున్న కస్టమర్లకు కృతజ్ఞతలు తెలిపారు. వజ్రాభరణాలపై ఐదు శాతం డిస్కౌంట్ ఇస్తున్నందున ప్రతి ఒక్కరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి ఫలితాలలో జయ పాఠశాల ప్రభంజనం

**కోదాడ ఏప్రిల్ 30 (నవభూమి ప్రతినిధి)** ఎస్ ఎస్ సి ఫలితాలలో పట్టణంలోని జయ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారని పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. బుధవారం పట్టణంలోని జయ పాఠశాల ఆవరణలో విద్యార్థులను అభినందించి మాట్లాడారు. పాఠశాలలో నీ 98 మంది విద్యార్థులలో 580 పైగా ముగ్గురు, 570 పైగా ఆరుగురు 550 పైగా 20 మంది విద్యార్థులు 500కు పైగా 68 మంది విద్యార్థులు ప్రతిభను కనపరచారు. పాఠశాల నుండి 10వ తరగతి పరీక్షలకు హాజరైన మొత్తం 98 మంది విద్యార్థులలో 98 మంది పాసైనారు. వీరిలో కె శరణ్య 586 మార్కులతో మొదటి స్థానం, వి హర్షవర్ధిని 583 మార్కులతో రెండవ స్థానం, ఎ వేద 580 మార్కులతో మూడవ స్థానంలో నిలిచారు. ప్రతిభను కనబరచిన విద్యార్థిని విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపక బృందాన్ని , సహకారం అందించిన తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణులు అభినందించారు.




## అంగన్వాడీ కేంద్రాలకు మే నెలంతా

# సెలవు ప్రకటించిన డైరెక్టర్ కాంతి వెస్లీ



**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 30:-** వేసవిలో అంగన్వాడి కేంద్రాలకు మే నెలంతా ఉంటుందని ఐసిడిఎస్ శాఖ డైరెక్టర్ కాంతివెస్లీ ప్రకటించారు. హైదరాబాద్ ఐసిడిఎస్ డైరెక్టర్ ఆఫీసులో డైరెక్టర్ కాంతివేస్లీ సంబంధిత అధికారులు, అంగన్వాడీ యూనియన్లతో సంయుక్త సమావేశం బుధవారం నిర్వహించారు. సమావేశానికి సిఐటియు యూనియన్ నుండి రాష్ట్ర అధ్యక్షులు కే.సునీత, ప్రధాన కార్యదర్శి పి.జయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు కే.సమ్మక్క పాల్గొన్నారు. సమావేశంలో డైరెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు మే నెలంతా సెలవులు ఇస్తున్నామని తెలిపారు. ఇతర సేవలు అందించటం కోసం అంగన్వాడి ఉద్యోగులందరూ కృషి చేయాలని అన్నారు. నిర్ణయం వెలువడిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి సిఐటియు యూనియన్ నాయకులు తరఫున కృతజ్ఞతలు తెలిపారు. సిఐటియు ఆధ్వర్యంలో మే నెలంతా సెలవులు ఇవ్వాలని నిరంతరం అనేక పోరాటాలు నిర్వహించామని అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర నాయకులు అన్నారు. మార్చ్ 4న ప్రజావాణి ముట్టడి చేశామన్నారు. మార్చి 17, 18న 48 గంటల ధర్నా నిర్వహించామన్నారు. ఏప్రిల్ 24న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ ఆఫీస్ ల ముందు ధర్నాలు నిర్వహించామన్నారు. ఏప్రిల్ 29న ములుగు జిల్లాలో మంత్రి క్యాంపు ఆఫీసు ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించామన్నారు. ధర్నా ఫలితంగానే రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం జాయింట్ మీటింగ్ నిర్వహించి మే నెలంతా సెలవులు ఇస్తూ నిర్ణయం చేయాల్సి వచ్చిందన్నారు. సిఐటియు పోరాట ఫలితమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఐసిడిఎస్ 50 సంవత్సరాల చరిత్రలో ప్రస్తుత ప్రభుత్వ ఆధ్వర్యంలో మే నెలంతా సెలవులు నిర్ణయం చేసినందుకు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు.

## బాల్య వివాహ రహిత

# అక్షయ తృతీయను జరుపుదాం

- పెన్‌పహాడ్ మసీదులో బాల్య వివాహాలు ప్రతిజ్ఞ చేస్తున్న మత పెద్దలు
- అనంతారం రామాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న పూజారులు
- ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరిప్రసాదరావు
- బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన







**పెన్‌పహాడ్ మండలం ఏప్రిల్ 30 (నవభూమి)** మనదేశంలో అక్షయ తృతీయ గొప్ప దినంగా భావిస్తా ఈరోజు విలువైన ఆభరణాలు ఇంటికి తెచ్చుకోవడం శుభ పదమని విశ్వసిస్తా%శీ% బాల్య వివాహాలు జరగకుండా మనమంతా ఐక్యంగా పోరాడాలని ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాద్ రావు పిలుపునిచ్చారు బుధవారం మండల పరిధిలోని అనంతారం రామాలయంలో పెన్ పహాడ్ మసీదులో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించి పూజారులతో ముస్లిం మత పెద్దలతో ఎయిడ్ సంస్థ మండల కమ్యూనిటీ మొబిలైజర్ వగ్గు సోమన్న ప్రతిజ్ఞ చేయించారు సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం ,భద్రాద్రి, కొత్తగూడెం, సూర్యాపేట జిల్లాలో క్షేత్రస్థాయి పూజారులకు ముస్లిం కాజీలకు క్రైస్తవ పాస్టర్లకు ఫాదర్ లను భాగస్వామ్యం చేస్తూ విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్ట ప్రకారం నేరమని అన్నారు బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే ప్రోత్సహించిన వారికి వివాహంలో పాల్గొన్న వారికి చట్టప్రకార శిక్షలు తప్పవని తెలిపారు ఈ కార్యక్రమంలో పూజారి నాగరాజు శర్మ, ముస్లిం కాజీ సయ్యద్, మత పెద్దలు గజ్జెలధర్మారెడ్డి, మామిడిపండు, షేక్ అతీఫ్ షేక్ సైదులు, షేక్ హుస్సేన్, షేక్ గులాం, షేక్ సయ్యద్, తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ కింద

# 1070 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం





**ఖమ్మం/కూసుమంచి, నవభూమి, ఏప్రిల్ 30:** రాష్ట్రంలోని నిరుపేదలకు వైద్య సహాయం నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిలో 1070 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందించామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, కూసుమంచి క్యాంపు కార్యాలయంలో 71 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 23 లక్షల 33 వేల రూపాయలు, 35 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి లక్షా 116 రూపాయల చొప్పున కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పేదవాడికి అన్ని సౌకర్యాలు కల్పించాలని ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. ఆనాడు పాలించిన పాలకులు 10 సంవత్సరాలలో వైద్యం పట్ల ఎప్పుడూ మనం ఇచ్చిన నిధులు ఇవ్వలేదని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంవత్సర కాలంలోనే ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ క్రింద సుమారు 1070 కోట్ల రూపాయలను పేదల వైద్య ఖర్చుల నిమిత్తం పంపిణీ చేశామని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇంత పెద్ద ఎత్తున రిలీఫ్ ఫండ్ ఇవ్వడం ఇదే మొదటిసారి అని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద పేద కుటుంబానికి కార్పోరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు. పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం సరఫరా, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 71 మంది లబ్ధిదారులకు 23 లక్షల 33 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను, కళ్యాణలక్ష్మి పథకం క్రింద 35 మంది లబ్ధిదారులకు లక్ష 116 రూపాయల చొప్పున చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, కూసుమంచి మండల ఇంచార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ ఫలితాల్లో అశ్వాపురం జడ్పీ స్కూల్ మండల ఫస్ట్

**అశ్వాపురం ఏప్రిల్ 30 నవభూమి:** అశ్వాపురం మండలం ప్రభుత్వ పాఠశాలల టెన్త్ పరీక్ష ఫలితాలలో పి ఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ అశ్వాపురం పాఠశాలలో చదివిన వేములపల్లి విశాల్ 600 మార్కులకు గాను 556 మార్కులతో మండలం ఫస్టు సాధించినాడు. విశాల్ పి ఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ అశ్వాపురం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జి .యోగితావేణి అభినందనలు తెలియజేశారు. పాఠశాలలో బి. రేవతి 540, ఎండి జువేరియా 524, ఎం. విఙ్ఞేష్ 506,కె. వైనష్టవి 500 సాధించిన వారు నలుగురు ఉన్నారు, పాఠశాల యందు పదవ తరగతి తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం మొత్తం విద్యార్థులు 86 గాను 70 మంది ఉత్తీర్ణులై 81%తో నిలిచినారు. మండల ఫస్ట్ సాధించిన విద్యార్థులకు మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




# పోచంపల్లి మండల పదో తరగతి ఫలితాలలో97.83 శాతం ఉత్తీర్ణత

**ఉత్తీర్ణతలలో బాలురు టాప్ మండల**

**టాపర్‌గా బొమ్మ జతిన్**



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఏప్రిల్ 30** విజయోత్సవ సంబరాలు జరుపుకుంటున్న కృష్ణవేణి పాఠశాల యాజమాన్యం 2024 -25 పదో తరగతి పరీక్ష ఫలితాలలో పోచంపల్లి మండలంలో శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని మండల విద్యాధికారి ప్రభాకర్ తెలిపారు. పురపాలక కేంద్రంలో బుధవారం విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదల కాగా మండల వ్యాప్తంగా 414 మంది విద్యార్థులకు గాను 405 మంది విద్యార్థుల పాస్ అయ్యారని ఆయన తెలిపారు. కాగా జూలూరు, వంకమామిడి, పెద్దగూడెం జిబ్లాక్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100కు 100% ఉత్తీర్ణత రాగ, దేశ్ముఖి లోని జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల కు 100% ఉత్తీర్ణత రాగం పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి, గౌతమి, సరస్వతి, ఉషోదయ ప్రైవేట్ పాఠశాలకు 100% ఉత్తీర్ణత సాధించాయి.. ఇందులో బాలుర ఉత్తీర్ణత శాతం 98.66, బాలికల ఉత్తీర్ణత శాతం 96.84 సాధించారని ఆయన తెలిపారు. మండల టాపర్ గా జతిన్ స్థానిక కృష్ణవేణి పాఠశాలకు చెందిన బొమ్మ జతిన్ 600కు 574 మార్కులు సాధించి మండల టాపర్గా నిలువగా. రెండో స్థానంలో గౌతమి చెందిన రితిక, సరస్వతి పాఠశాలకు చెందిన%ఱ% గీతిక 563 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలవగా. మూడో స్థానంలో జ్యోతిరావు పూలే పాఠశాలకు చెందిన విద్యార్థి వెంకటేష్ కు557 మార్కులతో మూడో స్థానం నిలిచారు. మండల టాపర్ గా నిలిచిన పాఠశాల యజమాన్యం వంగూరు పాండు ప్రిన్సిపల్ విశ్వనాథ్ డైరెక్టర్ స్వాతి ఘనంగా సన్మానించి అభినందించారు.

# అంగన్వాడీ కేంద్రాలకు మే నెలంతా సెలవు

**సెలవు ప్రకటించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

**తెలిపిన సీఐటియు నేతలు**




**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 30:-** వేసవిలో అంగన్వాడి కేంద్రాలకు మే నెలంతా ఉంటుందని ఐసిడిఎస్ శాఖ డైరెక్టర్ కాంతివెస్లీ హైదరాబాద్ ఐసిడిఎస్ డైరెక్టర్ ఆఫీసులో డైరెక్టర్ కాంతివేస్లీ సంబంధిత అధికారులు, అంగన్వాడీ యూనియన్లతో సంయుక్త సమావేశంలో అంగన్వాడీ కేంద్రాలకు మే నెలంతా సెలవులు ఇస్తున్నామని ప్రకటించడం పట్ల అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొందు పార్వతి, ఇంద్రపల్లి సైదమ్మలు హర్షం ప్రకటించారు. ఐసిడిఎస్ 50 సంవత్సరాల చరిత్రలో ప్రస్తుత ప్రభుత్వ ఆధ్వర్యంలో మే నెలంతా సెలవులు నిర్ణయం చేసినందుకు చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇదే స్ఫూర్తితో పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో మరిన్ని సమరశీల పోరాటాలకు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, మినీ టీచర్స్ అందరు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వారి వెంట అంగన్వాడీ యూనియన్(సిఐటియు) నాయకులు,అరుణ, రజిత, నాగమణి, అహ్మదీ బేగం, సామ్రాజ్యం, రాధబాయిలు ఉన్నారు.

# శేష జీవితాన్ని సంతోషంగా గడపాలి




**కొత్తగూడెం ఏప్రిల్ 30 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఏఎస్సై సోమేశ్వర రావు ను ఎస్పీ రోహిత్ రాజు కార్యాలయంలో బుధవారం ఘనంగా సత్కరించారు. స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఏఎస్సైగా పనిచేస్తూ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అధికారులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని అన్నారు. గత 40 సంవత్సరాలుగా ప్రజలకు సేవలు అందిస్తూ,పోలీస్ శాఖలో వివిధ విభాగాలలో విధులను నిర్వర్తించి పదవీ విరమణ పొందిన సోమేశ్వరరావు సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షులు ఏసోబు,తదితరులు పాల్గొన్నారు.

# అతివల ఆత్మ గౌరవాన్ని కించపరిచే అందాల పోటీలను రద్దు చేయాలి



**కొత్తగూడెం ఏప్రిల్ 30 నవభూమి ప్రతినిధి:** అమ్మగా, ఆలిగా, తనయగా, గౌరవంగా చూడాలసిన స్త్రీని వ్యాపార వస్తువుగా చేసి అందాల పోటీలు నిర్వహించడం హేయమైన చర్య అని జమాతే ఇస్లామి హింద్ రామవరం, రుద్రంపూర్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. అత్యుత్తమ భారతీయ సంస్కృతిని అపహస్యం పాలు చేస్తూ అందాల పోటీలు నిర్వహించడం మంచిది కాదని వేంటనే ఈ అందాల నోటిని నిర్వహించడం ఆపాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. స్త్రీలను అందంతో కాదు వారి ఆత్మ గౌరవంతో చూడాలి. అలాంటిది ప్రభుత్వంమే అందాల పోటీలు నిర్వహించడం మంచిది కాదని అన్నారు.

నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్ గురువారం 01 మే 2025

# బసవేశ్వరుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి



**కొత్తగూడెం ఏప్రిల్ 30 నవభూమి ప్రతినిధి:** బసవేశ్వరుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విశ్వ గురు మహాత్మ శ్రీ బసవేశ్వర 892 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీ బసవేశ్వర చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మూఢ నమ్మకాలు బలంగా ఉన్న పూర్వపు రోజుల్లో తన బోధనల ద్వారా ప్రజలను మూఢాచారాల నుండి కాపాడారని అన్నారు. సమాజంలో కుల,వర్ణ లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని గుర్తు చేశారు అని చెప్పారు. సమానత్వాన్ని బోధించిన అభ్యుదయ వాది మహాత్మ శ్రీ బసవేశ్వర అని కొనియాడారు. 12వ శతాబ్దపు భారతీయ రాజనీతిజ్ఞుడు, తత్వవేత్త,కవి మరియు శివ-కేంద్రీకృత భక్తి ఉద్యమాలలో సామాజిక కార్యకర్త అయినా బసవేశ్వరుడు తన కవిత్వం ద్వారా సామాజిక అవగాహన వ్యాప్తి చేశారు,దీనిని వచనాలు అని పిలుస్తారు అని తెలిపారు. మహాత్మ శ్రీ బసవేశ్వర జయంతిని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించడం హర్షణీయమని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్,ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, బీసీ వెల్ఫేర్ అధికారిణి బి. ఇందిరా, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, తూనికల కొలతలు అధికారి మనోహర్, ఉపాధి కల్పనా అధికారి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తం దానం చేయండి ప్రాణాలు కాపాడండి

### ఫ్రెండ్స్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అస్మత్






**కొత్తగూడెం ఏప్రిల్ 30 నవభూమి ప్రతినిధి:** ఫ్రెండ్స్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అస్మత్ ఆధ్వర్యంలో రక్తం దానం చేయండి, ప్రాణాలు కాపాడండి అనే నినాదంతో కొత్తగూడెం పరిసర ప్రాంతాల్లో అజ్మత్ అతని స్నేహితులు పలువురి ప్రాణాలు కాపాడుతున్నారు. ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలు కాపాడుతున్నారు. అర్ధరాత్రి అయిన కూడా అవసరమున్న వారికి రక్తదానం కు యువత ముందుకొస్తుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# భూమి సమస్యలు పరిష్కరించాలి



**కొత్తగూడెంఏప్రిల్30 నవభూమి ప్రతినిధి:** లక్ష్మీదేవిపల్లిమండలలోతువాగు గ్రామంలో బుధవారం జరిగిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొని మండలంలో అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలైన సర్వేనెంబర్ -17, అంబసత్రం, దేవాదాయ, పోడు, సింగరేణి, అసైండ్, వైల్డ్ ఫారెస్ట్, సిలింగ్, దొరవారి తదితర భూమి సమస్యలకు పరిష్కారం భూ భారతి చట్టం ద్వారా చూపి రైతాంగానికి మేలు చేయాలని పలువురు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎమ్మెల్యే కూననేని సాంబశివరావును కోరారు. తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశయాలను, అంచనాలను సాధించాలని ఎమ్మెల్యే సాంబశివరావు కలెక్టరు జితేశ్ వి పాటిల్ గారిని అభ్యర్థించారు. కొత్తగూడెం సహకార సంఘం ఉపాధ్యక్షులు కూచిపూడి. జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు పూనెం శ్రీనివాస్,మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎం.డి. గౌస్ పాషా, అంతడపుల కృష్ణ తదితరులు

# యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశంలో జిల్లా ఐవైసి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ బృందం




**కొత్తగూడెం ఏప్రిల్ 30 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ఎస్విఎల్ ఫంక్షన్ హాల్లో జరిగిన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్, యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్, యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి కృష్ణ అల్లారు హాజరై మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడటంలో యూత్ కాంగ్రెస్ కృషి మరువలేనిదని, రానున్న రోజుల్లో దేశ భవిష్యత్ యువతదేనని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ పటిష్టంగా పనిచేయాలని సూచించారు. కష్టపడి పనిచేసే వారికి పదవులు తప్పకుండా వస్తాయని తెలిపారు. యూత్ కాంగ్రెస్ భవిష్యత్ కార్యచరణ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు అనిలకుమార్ యాదవ్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీలు మిత్ర, గులాం మతీన్ కసన బోయిన రామ్మూర్తి(రాము), కుంచం వెంకటేష్, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు పాల సత్యనారాయణ రెడ్డి, కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ జయసూర్య, లక్ష్మీదేవిపల్లి మండల ప్రెసిడెంట్ ఈశ్వర్, చుంచుపల్లి మండల ప్రెసిడెంట్ అంతడుపుల శివకుమార్, భద్రాచలం నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, భద్రాచలం మండల ప్రెసిడెంట్ వెంకట్ నాయుడు, సెక్రెటరీ భాను, ఇల్లందు నియోజక వర్గ వైస్ ప్రెసిడెంట్ ఈశం లక్ష్మణ్, మౌనిష్ గౌడ్, అజయ్, నాగేంద్ర, కృష్ణ ప్రసాద్, ఆనంద్, కార్తీక్ లు పాల్గొన్నారు.

# కొత్త సిఎస్ కె రామకృష్ణారావుకు సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ శుభాకాంక్షలు



**కొత్తగూడెం ఏప్రిల్ 30 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన కె. రామకృష్ణారావు ను సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ బుధవారం సాయంత్రం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి సంస్థ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. కె.రామకృష్ణారావు ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉంటూ సింగరేణి సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఒకరిగా సంస్థ అభివృద్ధికి ఎంతగానో సహకరించారని తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సంస్థ అభివృద్ధికి తోడ్పాటును అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలి

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలి
- తాలు, తరుగు పేరిట ఎటువంటి కోతలు పెట్టవద్దులి
- ప్రభుత్వ పరిధిలో అత్యధికంగా రైస్ మిల్లులు మిల్లింగ్ చేసేలా చర్యలు









**ఖమ్మం నవభూమి బ్యూరో, ఏప్రిల్ 30:** యాసంగి పంట కొనుగోలు వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో యాసంగి పంట 2024-25 సంవత్సరంలో 54 లక్షల 89 వేల ఎకరాలలో సాగు జరిగిందని, 137.10 ఎల్.ఎం.టి. ధాన్యం ఉత్పత్తి అవుతుందని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా దాదాపు 70.13 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 2.55 లక్షల రైతుల నుంచి 19.60 ఎల్.ఎం.టి. ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే నెలలో కొనుగోలు కేంద్రాలకు అధికంగా ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. రానున్న 15 నుంచి 20 రోజుల పాటు సజావుగా ధాన్యం కొనుగోలు చేయడం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యతా అంశమని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలులేదని అన్నారు. రైస్ మిల్లులకు బ్యాంక్ గ్యారెంటీ అడిగామని, ఏ అంశంలో మినహాయింపులు ఇవ్వడం కుదరదని మంత్రి పేర్కొన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇంటర్మీడియట్ గోదాముల కేటాయింపు జిల్లాల వారీగా అవసరం బట్టి మంజూరు చేయాలని మంత్రి పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. ప్రభుత్వానికి ఆర్థికంగా ఇబ్బంది ఉన్నప్పటికీ రైతులకు సమస్య రాకుండా చూసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలుపై వివిధ రాజకీయ పక్షాలు, పత్రికలు, సామాజిక మాధ్యమాల ద్వారా చేస్తున్న దుష్ప్రచారాన్ని అధికారులు తిప్పి కొట్టాలని, ఎక్కడైనా నిజంగానే ఇబ్బందులు ఉంటే వాటిని సత్వరమే పరిష్కరించాలని మంత్రి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ హెచ్ఎంటి, ఆర్ఎన్ఆర్, 1638 రకాల ధాన్యంలో నూకలు అధికంగా వస్తాయనే కారణంతో మిల్లర్లు తిరస్కరిస్తున్నట్లు గమనించడం జరిగిందని అన్నారు. రైస్ మిల్లు వద్ద క్వింటాల్ కు 5 కేజీలు తరుగు తీస్తున్నట్లు రైతులు ఆందోళన చెందుతున్నారని, కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల కొరత కూడా కొంత ఉందని అన్నారు. రాబోయే యాసంగి సీజన్ లో నూకలు అధికంగా వచ్చే వడ్ల విత్తనాలను పంట వేయకుండా రైతులలో అవగాహన కల్పించాలని మంత్రి అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పౌరసరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న రైస్ మిల్లర్లు నిబంధనలు ప్రకారం నడుచుకునేలా కలెక్టర్లు పకడ్బందీగా పర్యవేక్షించాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాలు అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్దకు పెద్ద ఎత్తున ధాన్యం వస్తున్నప్పటికీ వేగవంతంగా కొనుగోలు చేయడంలో కొంత ఆలస్యం జరుగుతుందని, వీటిని సంపూర్ణంగా నివారించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యం నింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 20 వేల ఎకరాల వరకు 1630, 1010 వెరైటీ సాగు జరిగిందని, వీటి కొనుగోలు పట్ల మిల్లర్లు కొంత విముఖతతో ఉండటంతో పలు దఫాలు చర్చలు జరిపి మిల్లర్లను ఒప్పించడం జరిగిందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రవాణా సమస్యలను కూడా పరిష్కరించామని అన్నారు. వాతావరణ శాఖ సూచనలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అకాల వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాలు, ధాన్యం నష్టం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, డిఎం సివిల్ సప్లయిస్ శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, డిసిఓ గంగాధర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షల్లో గార్ల మండలంలో 99.48 శాతం ఉత్తీర్ణత









**గార్ల, నవభూమి, ఏప్రిల్ 30:** పదవ తరగతి వార్షిక పరీక్షల్లో గార్ల మండలం లోని విద్యార్థులు విజయ దుందుభి మ్రోగించారు. ఈ ఏడాది మార్చిలో జరిగిన పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మండలం పరిధిలోని అయా గ్రామాల్లో ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 191 మంది విద్యార్థులు వార్షిక పరీక్షలకు హాజరు కాగా 99.48 శాతం ఉత్తీర్ణత సాధించి గార్ల ప్రతిష్ట నిలిపారు. గార్ల విశ్వ శాంతి విద్యాలయంకు చెందిన ముగ్గురు విద్యార్థులు మండల మూడు ర్యాంకులు సాధించారు. విశ్వ శాంతి విద్యాలయం విద్యార్థి ఎస్ కె ఖాసీం తౌసిఫ్ 600 మార్కులకు గాను 580 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలవగా ద్వితీయ స్థానంలోటి.గీతిక 575 మార్కులు, తృతీయ స్థానంలో శ్రీగ్ధశ్రీ 564 మార్కులు సాధించారు. కాగా ప్రభుత్వ పాఠశాలల్లో గార్ల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని బండారి స్వప్న 556 మార్కులు సాధించగా గార్ల కస్తూరి బా గాంధీ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థిని బానోతు అంజలి 600 మార్కులకు గాను 554 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలిచింది. గార్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 14 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా గోపాల పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 15కు 15, మద్ది వంచలో ఐదుగురికి ఐదుగురు,ముల్కనూరు లో 13కు 13 మంది, సీతంపేట లో 20కి 20 మంది, గార్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో 16కు 16 మంది, పోచారం లో ఆరుగురికి ఆరుగురు, పుల్లూరు లో 16 కు 16 మంది, పెద్ద కిష్టాపురం లో ఎనిమిది మంది కి ఎనిమిది మంది, గార్ల గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో 50 మందికి 50, కస్తూరి బా గాంధీ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో 28 మందికి 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గార్ల నిర్మాల హైస్కూల్ లో 41 మంది విద్యార్థులకు 41 మంది, విశ్వ శాంతి విద్యాలయం లో 35 మందికి 35, సమత హైస్కూల్ లో 15కు 15, బంజారా సేవా సమితి పాఠశాల లో తొమ్మిదికి తొమ్మిది మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మండల ప్రతిష్ట నిలిపారు. మండలం లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మండల ప్రముఖులు, ఆయా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన యాజమాన్యం, ఉపాధ్యాయుల బృందం అభినందించారు.

# ఆదివాసి ఎమ్మెల్యే అంటే అంత చులకన

**దమ్మపేట ఏప్రిల్ 30 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం యంగ్ అండ్ డైనమిక్ ఆదివాసి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు దమ్మపేట మండలం పూసుకుంట, కట్టుకూరు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పర్యటన భాగంగా మంగళవారం రోజు ఘోర అవమానం జరగటంపై ఆదివాసి సంఘాలు ఉలిక్కిపడ్డాయి. ఈ విషయంపై స్పందించిన ఆదివాసీ సంఘాలు స్థానిక ఎమ్మెల్యే ఉన్నాడు అనుకున్నారా.., లేరనుకున్నారా...అంటూ ఘాటు విమర్శలు కురిపించినప్పటికీ అధికారులకు మాత్రం చలనం లేకుండా పోయింది. మంత్రి తుమ్మల నాగేశ్వరావు అయినా పిలిచారా లేకుండా వారంతట వారే వచ్చారా అంటూ కొందరు చెవులు కోరుకొంటున్నారు. సమర్థించటంపై కూడా పలు విమర్శలు సమర్థవంతంగా లేవంటూ పలువురు నిపుణులు చర్చించుకుంటున్నారు. షఫీదమ్మపేట మండలం పూసుకుంట మరియు కటుకూరు గ్రామాలను అభివృద్ధి చేయాలనే ఏకైక లక్ష్యంతో గతంలో తమిళ్ సై కొంతవరకు అభివృద్ధి చేసినప్పటికీ ప్రధాన రహదారి చాలా దూరం ఉండటం పట్ల సుమారుగా 20 కిలోమీటర్లు అభివృద్ధికి నోచుకోలేకపోయింది గిరిజన అభివృద్ధి సంస్థ కొంత మేరకు పలు సంస్థల నుంచి వాహనాలు గాని ఇతర ఇతర లోన్లు ఇప్పించడం వంటివి ఉచ్చరించినప్పటికీ అటవీ ప్రాంతంలో నైపుణ్యం లేకుండా పోవాల్సి వచ్చింది. ఇదే విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి అభివృద్ధి చేసి తీరాలన్న లక్ష్యంతో ముందుకు వచ్చినప్పటికీ స్థానిక సహచరుడికి తెలియపరచ కుండా వచ్చి ఒక కార్యక్రమం బదులు వేరువేరు కార్యక్రమాలు కావాలనే తప్పు దోవ పట్టించడంపై అనుమానాల వర్షాం కురుస్తుంది. కనీస మర్యాద కూడా ఇవ్వనీ స్థానిక ఎమ్మెల్యేకు ఇంతటి ఘాతుకానికి పాల్పడుతున్నది ఎందుకు...ఎవరి స్వలాభం కోసం..నిజంగా అధికారులే మరిచారా..లేక ఎవరైనా తప్పుదారి పట్టిస్తున్నారా..ఇలాంటివి మరెన్నో ప్రశ్నలు ఆదివాసి సంఘాల నుంచి బయటికి వస్తున్నాయి. ఈ విషయంపై స్పందించి జిల్లా కలెక్టర్ మరియు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్పందించి సమయపాలన సమయస్ఫూర్తిని స్పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసి అన్ని సంఘాల కలుపుకొని ఉద్యమం చేపడతామని ఆదివాసి సంఘ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కారం శ్రీరాములు, వాసం వెంకటేశ్వరావు, సోయం రామ్మూర్తి, కారం బొజ్జి, వాసం పోలయ్య, తాళ్ల దుర్గయ్య, సున్నం నాగేంద్రరావు, వాడే వీరస్వామి, సోయాం వీరభద్రం, బండారు సూర్యనారాయణ, కత్రం స్వామి, వంక బాబురావు, స్వయం ముత్యాలు, తాటి శ్రీను, తాటి వెంకటేశ్వర్లు, జక్కం శ్రీను, గడ్డం వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయంలో భక్తుల సౌకర్యాలను పరిశీలించిన నూతన పాలకమండలి



**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 30 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశ్వాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో బుధవారం ఉదయం దేవస్థాన కార్యనిర్వాణాధికారి, దేవస్థాన నూతన పాలకమండలి చైర్మన్, డైరెక్టర్లు దేవాలయ ఆవరణంలో భక్తులకు కావలసిన సౌకర్యాలు, నిధులను ప్రభుత్వం నుండి దాతల ద్వారా ఏర్పాటు చేయుట దేవాలయ అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, నాగేశ్వరరావు, చీకటి కార్తీక్, అడుసుమిల్లి సాయిబాబా, భూక్య గిరి ప్రసాద్, చెవు గాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, ధర్మరాజుల నాగేశ్వరరావు, సందుపట్ల రమ్య, శనిగారపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్ దేవాలయంలో భక్తుల సౌకర్యాలను వారు పరిశీలించారు.

# పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విజయఢంకా మోగించిన పాల్వంచ త్రివేణి పాఠశాల విద్యార్థులు

**పాల్వంచ ఏప్రిల్ 30 నవభూమి ప్రతినిది:** తెలంగాణ ప్రభుత్వం బుధవారం ప్రతిష్టాత్మకంగా విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో పాల్వంచ త్రివేణి పాఠశాల విద్యార్థులు విజయడంకా మోగించారు. ఈ పాఠశాలకు చెందిన మృనాలిని అనే విద్యార్థిని 600 మార్కులకు గాను, 571 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందని పాఠశాల ప్రిన్సిపాల్ శివాజీ నవభూమి కి తెలిపారు. అదే విదంగా 600 మార్కులకు గాను 500కి పైగా మార్కులు సాధించిన వారు 26 మంది ఉన్నారని తెలిపారు. ఈ ఫలితాలను ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్లు గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ, ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, పాఠశాల లోని బోధన సిబ్బందికి, బోధనేతర సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత చెందిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ జి నేతాజీ, కిడ్స్ ఇన్చార్జి కవిత, ఇన్చార్జిలు దయానంద చారి, అఫ్జల్, పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు వారి మాటల్లో పాఠశాల గురించి వారి భావాలను వ్యక్తపరిచారు.



# ఉపాధ్యాయుడిగా విరమణ పొందిన ప్రభాకర్ వీడ్కోలు నేడు

**మిర్యాలగూడ నవభూమి ఏప్రిల్ 30:-** మిర్యాలగూడ జడ్పిహెచ్ఎస్ బకాల్వాడ ఉపాధ్యాయుడిగా విరమణ పొందుతున్న కస్తూరి ప్రభాకర్ వీడ్కోలు సన్మాన సభ గోరేటి వెంకన్న పాట మాటల సభ, విద్యా సదస్సుగా మే ఒకటిన నిర్వహిస్తున్నామని మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు తెలిపారు. ఈ నెల ఒకటి సాయంత్రం 5 గంటల నుండి కళాభారతి మినీ రవీంద్రభారతి ఆడిటోరియంలో సాగే కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, వేముల వీరేశం, ఎమ్మెల్సీలు కోటిరెడ్డి, కె. శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, ప్రొఫెసర్ హరగోపాల్, ఎమ్మెల్సీలు ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి, దేశపతి శ్రీనివాస్, శ్రీపాల్ రెడ్డి, మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సూర్య ధనుంజయ, డిఇఓ బిక్షపతి, సమూహ రచయితలు స్కై బాబా, డాక్టర్ సుంకిరెడ్డి, సబ్ కలెక్టర్ ఏం. నారాయణ్ అమిత్, సీడీ.రవికుమార్, డాక్టర్ జె.రాజు లు పాల్గొంటారని తెలిపారు. ప్రభాకర చలనం విద్యార్థి, మిత్రుల, ఆత్మీయ స్పందనల సంచికను మీడియా అకాడెమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆవిష్కరిస్తారని తెలిపారు. అనేక మంది మేధావులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొనే పాత, మాట, విద్యా సదస్సును జయప్రదం చేయాలని పాండురంగారావు కోరారు.



వేనేపల్లి పాండురంగారావు

## 10వ తరగతి ఉత్తీర్ణతలో అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హవా



**అశ్వారావుపేట టౌన్ ఏప్రిల్ 30 నవభూమి:**మార్చి 2025 10వ తరగతిపబ్లిక్ పరీక్షలలో అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ హవా చాటారు. మొత్త 97 మంది విద్యార్థులు పరీక్షలువ్రాయగా 97 మంది విద్యార్థులు ఉత్తీర్ణత చెంది నూరు శాతం ఫలితాలను సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత తెలిపారు. 574 మార్కులు సాధించి కె. కీర్తిశ్రీ పాఠశాల ప్రథమస్థానంలో నిలువగా 570 మార్కులతో ద్వీతీయ స్థానం అలేఖ్య నిలిచింది. 500 మార్కులు దాటినవారు 46 మంది ఉండగా ఆంగ్లంలో 550 మార్కులు పైగా సాధించినవారు 16 మంది ఉన్నట్లు ఆమె తెలిపారు. ప్రథమ, ద్వీతీయ స్థానంలో నిలిచిన విద్యార్థినీలను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## 10వ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభినందనలు

### టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు



**ఆళ్లపల్లి ఏప్రిల్ 30 నవభూమి:** ఆళ్లపల్లి మండల కేంద్రంలో గల వివిధ పాఠశాలల్లో విద్యనభ్యసించి మీరు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించినందుకు, హృదయపూర్వక శుభాకాంక్షలు, ఇది మీ శ్రమకు నిదర్శనం. భవిష్యత్తు చదువుల్లో, జీవిత ప్రయాణంలో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాం, మీ కృషి ఎల్లప్పుడూ ఫలించాలని కోరుకుంటున్నాను.

## నేడు ప్రపంచ శ్రామికుల దినోత్సవం

**టేకులపల్లి ఏప్రిల్ 30 నవభూమి ప్రతినిధి :** నేడు మే 1వ తేదీ. ఇది ప్రపంచ కార్మికుల దినోత్సవం. శ్రామికులంతా ఏక గొంతుకతో నినదించి తమ హక్కులను సాధించుకున్న గొప్ప రోజు. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు అంత జరుపుకునే ఏకైక పండుగ రోజు బహుశా ఇదే కావచ్చు. ఈ పండుగ రోజును జరుపుకోవడానికి ఆయా కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీల అనుబంధ సంఘాలు సమాయత్త మయ్యాయి. ఐఎఫ్టియు, టి యు సి ఐ, ఏఐటీయూసీ, సిఐటియు, బి ఎం ఎస్ తదితర సంఘాల బాధ్యులు ఈరోజు ఎర్రజెండాను ఎగురవేయడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.

## పదవ తరగతి ఫలితాలలో శ్రీ గౌతమి స్కూల్ ప్రభంజనం




**అశ్వారావుపేట టౌన్ ఏప్రిల్ 30 నవభూమి:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం ఈరోజు ప్రకటించిన తెలంగాణ అశ్వారావుపేట పదవతరగతి పరీక్షా ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల శ్రీ గౌతమి స్కూల్ అలాగే 25 మందిలో 19 మందికి 500 పైగా మార్కులు సాధించిన పాఠశాల శ్రీ గౌతమి స్కూల్ అత్యధిక మార్కులు సంపాదించిన పెద్దమళ్ళ మోహిత సాయి , అదేవిధంగా తెలుగు 99 ఇంగ్లీష్ 98 మ్యాదమేటిక్స్ 98 సైన్స్ 98 హిందీ 96 మార్కులతో అగ్రగామిగా నిలిచిన పాఠశాల శ్రీ గౌతమి స్కూల్ ఇంతటి విజయానికి సహకరించిన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీ గౌతమి స్కూల్ యాజమాన్యం ఉత్తీర్ణత సంతోషం వ్యక్తం చేశారు.

## ఇంటర్ ఫలితాలలో స్టేట్ ర్యాంకు సాధించిన

### సాత్వికను అభినందించిన హనుమాన్ బస్తి పెద్దలు

**కొత్తగూడెం ఏప్రిల్ 30 నవభూమి ప్రతినిధి:**హనుమాన్ బస్తి వాసి ప్రాణధర ట్రస్ట్ అధ్యక్షుడు సంతోష్,రేణుక దంపతుల కుమార్తె సాత్విక ను బస్తిపెద్దలు బుధవారం సన్మానించారు. ఆమె వైరా బాలికల ప్రభుత్వ గురుకుల కళాశాలలో బైపీసీ (ప్రథమ) 440 కి 436 మార్కులు సాధించింది. శాలువాతో సత్కరించి అభినందించిన వారిలో హనుమాన్ బస్తి మాజీ కౌన్సిలర్లు అంబుల వేణుగోపాల్, వాసా భారతి, సింగరేణి కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, స్థానిక పెద్దలు దావూద్, సామంతుల నగేష్,సంగు శ్రీకాంత్,హఫీజ్, బసనబోయిన వెంకటేశ్వర్లు, షకీల్, అంబుల సుమన్, గట్టు వేణుగోపాల్ మరియు తాత నరసయ్య నానమ్మ ఎల్లమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



## రేపు గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా మహాసభలు

**టేకులపల్లి ఏప్రిల్ 30 నవభూమి ప్రతినిధి:** గ్రామీణ వైద్యుల సహాయక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎనిమిదవ మహాసభలు పాల్వంచలోని పెద్దమ్మ గుడి వద్ద ఎస్ఆర్ ఫంక్షన్ హాలులో జరుగుతాయని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట్రావు కార్యదర్శి అనుగోజు నటరాజ్ తెలిపారు. వైద్యో నారరాయణో హరి అనే నానుడిని నిజం చేస్తూ మారుమూల పల్లెల్లో గ్రామీణ వైద్యులు ఎన్నో ఆటంకాలను ఎదుర్కొంటూ అక్కడి ప్రజలకు ప్రాథమిక వైద్యాన్ని అందిస్తూ తన వంతు సేవ చేస్తున్నారు. ఈ ప్రక్రియ గత కొన్ని దశాబ్దాల కాలం నుండి ఏకధాటిగా సాగుతోంది. రవి గాంచని చోటు కవి గాంచును అన్న విధంగా ఏజెన్సీ ప్రాంత గ్రామాల్లో ప్రభుత్వ వైద్య సేవలు అందని చోట ఈ గ్రామీణ వైద్యులు నిస్వార్థంగా అక్కడి పల్లె ప్రజానీకానికి వైద్యం వారికి అందుబాటులో ఉండే విధంగా అందజేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే గ్రామీణ జనానికి వైద్యం అందిస్తున్న ఈ గ్రామీణ వైద్యుల్లో చాలామంది ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు. వారి సంసారాలు జాన బెత్తెడు అన్న చందంగా సాగుతోంది. అయితే వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రోత్సాహకాలుగాని వృత్తిపరంగా ఇతరత్రా సౌకర్యాలు గాని అందడం లేదు. ఈ మేరకు గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఇతర ప్రాథమిక హక్కులు కల్పించాలని కోరుతూ ఈ మహాసభల్లో తీర్మానాలు చేయనున్నట్లు బాధ్యులు తెలిపారు. ఈ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బి వెంకటేశ్వర్లు, టేకులపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె పాషా, ఎండి పాషాలు గ్రామీణ వైద్యులకు విజ్ఞప్తి చేశారు.

### పది ఫలితాలలో మండల విద్యార్థుల హవా...

# శ్రీభాస్కర పాఠశాల టాపర్


**ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రిల్ 30:** నేడు బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదిఫలితాలలో మండల విద్యార్థులు హవా కొనసాగించారు. మండలపరిధిలోని శ్రీ భాస్కర పాఠశాల విద్యార్థులు మండల టాపర్లుగా నిలిచా రు.మండలంలోని 9 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు,7 ప్రైవేటు పాఠశాలల నుండి 461మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారి బి మురళీమోహన్ రావు తెలియజేశారు.మీనవోలు ఉన్నత పాఠశాలలో ఒక విద్యార్థి,రాజుపాలెం పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు ఫెయిలయ్యారు.మిగిలిన ఏడు ఉన్నత పాఠశాల నుండి 100 కి 100% విద్యార్థు లు పాస్ అయ్యారని ఎంఈఓ తెలిపారు. మీనవోలు శ్రీ భాస్కర పాఠశాల నుండి 63 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 63 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ వెంకటేశ్వర రావు,డైరెక్టర్ సూర్యనారాయణ తెలిపా రు.పాఠశాలకు చెందిన డి విశాల్ 566 మార్కులతో ఫస్ట్ ర్యాంకు సాధించాడు. 264 మార్కులతో యశ్వంత్ రెండవ ర్యాంకును,563 మార్కులతో తరుణ్ కీర్తి మూడవ ర్యాంకును,562 మార్కులతో ఎం వర్షిత 4 వ ర్యాంకు,560 మార్కులతో గౌతమి,ఉన్నం రాకేష్ లుఐదోర్యాంకులను సాధించారు.జమలాపురంఉన్నత పాఠ శాలలో13 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా 13 మంది విజేతలగా నిలిచారని,పి వరుణ్ సందీప్ ప్రభుత్వ పాఠశాలలోటాపర్ గా నిలిచాడనిహెచ్ఎం నాగులవంచ జ్యోతి శ్రీ తెలిపారు.ఎర్రు పాలెం గురుకుల పాఠశాల నుండి 79 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుగా 79 మంది ఉత్తీర్ణత సాధించారని,566 మండల టాపర్ గా పాఠశాల విద్యార్థి నిలిచిందని ప్రిన్సిపాల్ చావా జ్యోతి తెలిపారు.ఎర్రుపాలెం కస్తూరిబా గాంధీ పాఠశాలలో 36 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 35 మంది ఉత్తీర్ణులైనట్లు స్పెషల్ అధికారి సరిత తెలిపారు.ఎర్రుపాలెం ఎస్ వి అకాడమీ విద్యార్థులు పది ఫలితాలలో ఉన్నత ప్రతిభ కనపరచాలని ప్రిన్సిపాల్ శ్యాం ప్రసాద్ తెలిపారు.




### ఒబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా

# రాపర్తి శరత్ కుమార్ నియామకం

**ఖమ్మం, నవభూమి ఏప్రిల్ 30:** బీసీలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ ఓబిసి సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ సూచనల మేరకు ఒ.బి.సి. సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, ఖమ్మం నగర 50 డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ ను నియమించినట్లు జిల్లా ఓబీసీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్ తెలిపారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ నియామక పత్రాన్ని బుధవారం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ కు పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాద్, జిల్లా ఓబీసీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం చేతుల మీదుగా అందజేశారు. రాష్ట్ర గిద్దంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సైతం కార్పొరేటర్ శరత్ కుమార్ ను అభినందనలు తెలియజేశారు. తనపై నమ్మకంతో పార్టీ పదవి అందజేసిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రాష్ట్ర ఓబిసి సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువాళ్ళ దుర్గ ప్రసాద్, జిల్లా ఓబీసీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం లకు కార్పొరేటర్ శరత్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ ఒ.బి.సి. సెల్ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, నాయకుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



### బొలెరో వాహనం బీభత్సం

# ఇద్దరు నర్సింగ్ కాలేజీ విద్యార్థుల మృతి

- పలువురు విద్యార్థులకు గాయాలు
- మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచన
- స్పందించిన పోలీసు అధికారులు వారిని హుటాహుటిన గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి

**వనపర్తి ఏప్రిల్ 30(నవభూమి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మక్తల్ కు చెందిన మహేశ్వరి (20),వనపర్తికి చెందిన మనీషా శ్రీ(21) అనే ఇద్దరు నర్సింగ్ విద్యార్థినులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరికొందరి విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే గద్వాల జిల్లా కేంద్రంలోని కొత్త హౌసింగ్ బోర్డు లోని రిక్వెస్ట్ బస్ స్టాప్ దగ్గర బస్సుకోసం ఎదురు చూస్తున్న గద్వాల నర్సింగ్ కాలేజీ విద్యార్థినిలపైకి అకస్మాత్తుగా ఒక బొలెరా వాహనం వేగంగా దూసుకు వచ్చి విద్యార్థులను ఢీకొనడంతో వేగంగా కరెంటు స్తంభాన్ని ఢీ కొట్టింది. ఆ సమయంలో ఇద్దరు విద్యార్థినులను ఈడ్చుకొని కరెంటు స్తంభాన్ని ఢీకొట్టి ఆగిపోయింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు చనిపోగా మరికొందరికి గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన పోలీసు అధికారులు వారిని హుటాహుటిన గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హుటాహుటిన సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు విద్యార్థులకు అనంతరం ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకొని మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. జిల్లా కలెక్టర్ బీఎం.సంతోష్, ఎస్పీ శ్రీనివాస రావు లు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ప్రమాదానికి కల కారణాలను తెలుసుకున్నారు. వైద్యులకు సూచిస్తూ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రమాదానికి కల కారణం అధిక స్పీడ్ అదేవిధంగా మంగళవారం జములమ్మ ద్యావరా ఉండటంతో రోడ్డు ఎక్కువ రద్దీగా ఉండటం కూడా మరో కారణం అంటున్నారు. ప్రత్యక్ష సాక్షులు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





## ఏకలవ్యలో సత్తా చాటిన గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ విద్యార్థులు



**టేకులపల్లి ఏప్రిల్ 30 నవభూమి ప్రతినిధి:** ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఫలితాల్లో టేకులపల్లిలోని గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ విద్యార్థులు తమ సత్తాను చాటారు. ఏకంగా తొమ్మిది మంది విద్యార్థులు సీటు సాధించారు. అద్భుతమైన ఫలితాలను రాబట్టిన గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ యాజమాన్యాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఈ పాఠశాలకు చెందిన జె పూజిత, ఈ యోగిత, బి దీక్షిత, ఎన్ ధనలక్ష్మి, బి కావ్య, బి యశ్వంత్, బి జస్వంత్, బి శరత్, ఎల్ చేతన్ సీట్లు సాధించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా గ్రావిటీ ప్రీమియర్ స్కూల్ చైర్మన్ బోడ పూనియా నాయక్ మాట్లాడుతూ తమ విద్యార్థులకు అన్ని పోటీ పరీక్షలకు గాను ఏకాగ్రతతో కూడిన శిక్షణ ఇస్తూ పోటీ ప్రపంచంలో ఏ పోటీనైన ఎదుర్కొనే విధంగా తీర్చిదిద్దుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## రసాభాసగా మారిన ముఖ్య కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల జిల్లా స్థాయి సమావేశం






**పాల్వంచ ఏప్రిల్ 30 నవభూమి ప్రతినిది:** సంస్థాగత సన్నద్ధతను సమీక్షించేందుకు, అట్టడుగు స్థాయి నుండి పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు బుధవారం పాల్వంచ లోని ఒక హెూటల్ కు చెందిన సమావేశ మందిరం లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పొడెం వీరయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్య కాంగ్రెస్ నాయకుల, కార్యకర్తల జిల్లా స్థాయి సమావేశం రస బాసగా మారింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర పిసిసి నియమించిన పి ప్రమోద్ కుమార్, పి శ్రవణ్ కుమార్ లు పరిశీలకులు వ్యవహరించారు. అయితే వారి సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేశంతో ఊగి పోతు గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకిత భావం తో పనిచేసామని, పార్టీ అధికారంలో లేకపోయినా అనేక కష్ట, నష్టాలు భరిస్తూ, గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా పని చేసి గెలిపించుకున్నామన్నారు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేట్టిన తరువాత అసలు కార్యకర్తలైన తమను కాదని బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చిన వారికి గుర్తింపు ఇస్తున్నారని పేర్కొంటూ రస బాస చేశారు. ఇంతలోనే అక్కడే ఉన్న కొంత మంది కాంగ్రేస్ నాయకులు ఆందోళన కారులను సముదాయంచారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం, అశ్వారావుపేట ఎమ్మెల్యే లు టి వెంకట్రావు, జె ఆదినారాయణ లతో పాటు పలువురు కాంగ్రేస్ నాయకులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ జిఎంలకు ఆత్మీయ సన్మానం

**కొత్తగూడెం ఏప్రిల్ 30 నవభూమి ప్రతినిధి:** సింగరేణి ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ లో సిపిపి డిపార్ట్మెంట్ ఆధ్వర్యం లో కార్పొరేట్ పరిధిలో జిఎం లుగా పనిచేస్తూ పదవీ విరమణ పొందుతున్న సంధర్భముగా జిఎం(పర్చేస్) ఎం.సుబ్బారావు, జిఎం(ఎంఎస్) టి.సురేష్ బాబు, ఎస్ఓటు డైరక్టర్ జి.కమలాకర్ భూషణ్ గార్లని డైరక్టర్(ఈఎం) శ్రీ డి.సత్యనారాయణ రావు, డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ మరియు డైరక్టర్(పిపి) పా కే.వెంకటేశ్వర్లు పుష్పగుచ్చాన్ని అందజేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా డైరక్టర్ (ఈఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ మరియు డైరక్టర్(పిపి), పా కే.వెంకటేశ్వర్లు వివిధ డిపార్ట్మెంట్ల జనరల్ మేనేజర్లు మాట్లాడుతూ పలు పదవుల్లో సింగరేణి సంస్థ లో పలు పదవుల్లో వారు క్రమ శిక్షణ తో, అంకిత భావముతో విధులు నిర్వహించి స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందారన్నారు. మైనింగ్, మేనేజ్మెంట్ సర్వీస్, ఈ%ద%ఎం విభాగానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ కొనియాడారు. పదవి విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు ఈ కార్యక్రమములో డైరక్టర్(ఈఎం) డి.సత్యనారాయణ రావు, డైరక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ మరియు డైరక్టర్(పిపి), పా కే.వెంకటేశ్వర్లు, జిఎం లు, అధికారులు పాల్గొన్నారు.



# మట్టిలో మాణిక్యాలను వెలికి తీసిన బేబిమూన్ హై స్కూల్



**ఖమ్మం, నవభూమి ఏప్రిల్ 30:** ఖమ్మం నగరంలోని బేబీ మూన్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు 2024 25 విద్యా సంవత్సరం ఎస్ఎస్సి ఫలితాల్లో అసాధారణ ఫలితాలను సాధించి ఔరా అనిపించారు. 2025 ఎస్ఎస్సీ ఫలితాలను ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న మాట్లాడుతూ సాధారణ విద్యార్థులతో నిష్ణాతులైన ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణలో అహర్నశల కృషితో మా సహాయ సహకారాలతో కార్పొరేట్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులకు ఏమాత్రం తీసిపో కుండా అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి అద్భుత విజయాలను సొంతం చేసుకున్న మా విద్యార్థులను వారి విజయానికి అసాధారణ ఫలితాలకు సహకరించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.
ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కేసా భాస్కర్ మాట్లాడుతూ ఒక ప్రణాళిక బద్ధంగా నైపుణ్యం కలిగినటువంటి అనుభవం ఉన్నటువంటి విద్యాధికులైనటువంటి ఉపాధ్యాయులచే విద్య బోధన గావిస్తూ నిరంతరం వారి యొక్క అభివృద్ధికై శ్రమిస్తూ కేవలం విద్య బోధనలోనే కాకుండా కళలు సాహిత్యం క్రీడలు సృజనాత్మకత అంశాలలో అరితేరేలాగా శిక్షణనిస్తూ విద్యార్థి యొక్క సమగ్ర అభివృద్ధికై ఎంతో కృషి చేయుచున్నామని తెలిపారు. ఈ ఫలితాలలో అద్భుతమైన ప్రతిభను దాటి అద్భుత విజయాలను సొంతం చేసుకున్న మా ఆణిముత్యాలు హాస్య ప్రియ 555, శాంతి శరణ్య 554, నక్షత్ర 552 మార్కులతో అనన్య సామాన్య విజయాలను సొంతం చేసుకున్నారనీ పేర్కొన్నారు. ఇందుకు వారికి మనస్ఫూర్తిగా కరస్పాండెంట్, డైరెక్టర్, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## జమలాపురంలో నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



**ఎర్రుపాలెం,నవభూమి,ఏప్రిల్ 30:** ఎర్రుపాలెం సెక్షన్ లోని జమలాపురం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహంవద్ద విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన 25 కె.వి విద్యుత్ ట్రాన్స్ఫార్మరంను బుధవారం డిఈ బండి శ్రీనివాసరావు,ఎడి అనురాధ ప్రారంభించారు. గ్రామంలో లోవోల్టేజ్ సమస్యలను అధిగమించేందుకు నూతన 25 కెవి విద్యుత్ ట్రాన్స్ఫార్మరాన్ని వైరా డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలో రైతులకు విద్యుత్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమాల్లో మధిర ఏడీ ఎం అను రాధ,ఏఈ జి అనుష,ఫోర్మెన్ రత్నాకర్, ఎల్ఈ పుల్లయ్య,లైన్మెన్ నారాయణ రెడ్డి, వెంకట్,ఏఎల్ఎం,జేఎల్ఎం లు, ప్రైవేటు ఎలక్ట్రిషన్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సూర్యాపేట సిటీ టాలెంట్ స్కూల్10వ తరగతి విద్యార్థుల విజయభేరి




**సూర్యాపేట టౌన్, నవభూమి ప్రతినిధి** 600కు 595 మార్కులు సాధించిన ఎస్ సాయి సృజన,బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమమైన మార్కులను సాధించినట్లు జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ ఆర్ ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ టీ మురళీధర్, తెలిపారు 10వ తరగతి పరీక్ష ఫలితాలు వెలువడిన సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు సాధించిన మార్కులు వివరాలను వారు వెల్లడించారు. .ఎస్ సాయి సృజన 600కు గాను 595 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో మొదటి స్థానం రాష్ట్ర స్థాయిలో రెండవ స్థానం సాధించినట్లు తెలిపారు బి ప్రణవి 588 మార్కులు జి శ్రీజ 583 పి హర్షిత 581 వై ప్రజ్ఞా రెడ్డి 579 ఎస్ సాయి గోకుల్ 557 వై శిశిర 577 ఏసు సుదీప రెడ్డి 577 బి కశ్యపురాం 575 ఎం సాయి రిష్విక్ 573 జి నితిషా వర్ధిని 571 మార్కులు సాధించినట్లు తెలిపారు అత్యుత్తమ మార్కులను సాధించిన విద్యార్థులు ఈ ఫలితాల సాధన కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు తమకు సహకరించిన విద్యార్థులు తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు

## మిర్యాలగూడ ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో 95.44 శాతం ఉత్తీర్ణత

**మిర్యాలగూడ నవభూమి, ఏప్రిల్ 30:-** మిర్యాలగూడ మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలలో 95.44 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఐదు జడ్పిహెచ్ఎస్ తుంగపాడు, ఉట్లపల్లి, తడకమళ్ళ, అన్నారం, శాబునగర్ మిర్యాలగూడ పాఠశాలలో వంద శాతం ఫలితాలు సాధించినవనీ మొత్తానికి మండలానికి 96శాతం ఫలితాలు రావడం జరిగిందనీ మండల విద్యాధికారి ఎల్. బాలునాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మంచి ఫలిత రావడంలో కృషిచేసిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు

## శ్రీ లలితా కామేశ్వర స్వామి అమ్మ వారికి బంగారు ఆభరణాలు బహుకరణ

**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 30 నవభూమి ప్రతినిధి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం బొల్లోరిగూడెం లో వెలసిన శ్రీ లలితా కామేశ్వర స్వామి వారి శివాలయం లో బుధవారం పాల్వంచ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి లింగ ఉమా మహేశ్వర్ రావు,రాజ్య లక్ష్మి దంపతులు శ్రీ లలితా కామేశ్వర స్వామి అమ్మ వారికి కళ్లు,ముక్కెర,బొట్టు రూ.లక్ష ఐదు వేల విలువ గల బంగారు ఆభరణాలను ఆలయ ధర్మకర్తలు శివలెంక సుజాత శివలెంక అశ్విని కుమార్ లకు అక్షయ తృతీయ సందర్భంగా బహుకరించారు. భాగ్యమ్మ భక్తురాలు శ్రీ లలితఅమ్మ వారికి సుమారు యాభై వేల రూపాయల విలువ చేసే బంగారు కనుబొమ్మలు (బంగారు ఆభరణాలు)ను బహుకరించారు. ఆలయ భక్తులు సుమారు లక్షా, యాభై ఐదువేల రూపాయల విలువచేసే బంగారు ఆభరణాలను అక్షయ తృతీయ సందర్భంగా బహుకరించారు. ఈ ఆలయ ధర్మకర్తలు,ఆలయ కమిటి సభ్యులు బంగారు ఆభరణాలను బహుకరించిన భక్తులకు శేష వస్త్రాలను అందచేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆకొండి సాయి చైతన్య శర్మ కమిటి సభ్యులు శనగ రామచందర్ రావు,సమ్మిడి జనార్ధన్ రెడ్డి,యాట సుధాకర్ రెడ్డి, సంగ్లోత్ రంజిత్,భాగ్యమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





# టెన్త్‌లో జూలూరుపాడు మండల టాపర్ నండ్రు నిషాంత్

- ద్వితీయ స్థానంలో హారీంద్రనాథ్ వార్ధేయ
- ప్రభుత్వ విభాగంలో వంద శాతం ఫలితాలు సాధించిన కస్తూరి బా విద్యాలయం
- ప్రయివేటు విభాగంలో సెయింట్ అంతోని,వశిష్ట విద్యాలయాలు
- మండల స్థాయిలో 97 శాతం సాధించిన విద్యార్థులు



**జూలురుపాడు,ఏప్రిల్ 30 (నవభూమి ప్రతినిధి)** 2024 -25 విద్యా సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో జూలూరుపాడు మండల స్థాయిలో విద్యార్థులు 97 శాతం ఫలితాలు సాధించారు. మొత్తం తొమ్మిది పాఠశాలలు ఏడు ప్రభుత్వ రెండు ప్రయివేటు పాఠశాలలు వున్నాయి.వాటిలో 347 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.336 మంది ఉత్తీర్ణత సాధించారు.మండల స్థాయిలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు మొదటి రెండు స్థానాలలో ఉండటం విశేషం.563 మార్కులతో నండ్రు నిషాంత్ మొదటి స్థానం సాధించారు.ఆయన అదే పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న గురుమూర్తి కుమారుడు.549 మార్కులతో హారీంద్రనాథ్ వార్ధేయ ద్వితీయ స్థానంలో నిలిచారు.ఆయన ప్రముఖ పురోహితులు చొప్పకట్ల చంద్రశేఖర్ కుమారుడు. బి దేవేందర్ 529 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచారు.ప్రభుత్వ పాఠశాలల విభాగంలో కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయం లో 40 మంది విద్యార్థులు పరీక్ష రాసి నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి మొదటి వరుసలో నిలిచారు.ప్రభుత్వ పాఠశాలలో వంద శాతం ఫలితాలు సాధించిన ఏకైక విద్యా సంస్థ.వీరిలో కావ్య 517, పుష్పలత 515, చందన 503 మార్పులు సాధించి పాఠశాలలో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానంలో నిలిచారు.ప్రయివేటు పాఠశాలల విభాగంలో ఉన్న రెండు పాఠశాలలు నూరు శాతం ఫలితాలు సాధించాయి.సెయింట్ ఆంథోనీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉస్మిత 519, సిరిగద్దే గానవి 517,పి దుర్గ,మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. పడమట నర్సాపురం వశిష్ఠ విద్యా మందిర్‌లో సాయి ప్రణవ్ 527,సాయి గాయత్రి 518 ప్రథమ ద్వితీయ స్థానంలో నిలిచారు.పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 96 శాతం, నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 97 శాతం,కాకర్ల లో 97 శాతం, గుండె పుడి లో 92 శాతం, పడమట నర్సాపురం గిరిజన ఆశ్రమ పాఠశాలలో 98 శాతం ఫలితాలు సాధించాయి. మండలం మొత్తం మీద 97 శాతం ఫలితాలు నమోదయ్యాయి.

### పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తెలంగాణ

# శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం



**ఖమ్మం నవభూమి ఏప్రిల్ 30:** తెలంగాణ 10వ తరగతి పరీక్షా ఫలితాలలో శ్రీ చైతన్య ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థి 600 మార్కులకు గాను 592 సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు, గౌని శ్రీ మనోజ్ఞ 586, పొన్నగండ్ల వర్షపు ప్రసూన 584, నక్కా విశాల్ 584, కోట సాయి అంజని 583, జిల్లెల్ల శ్రీవిద్య 583, ఉమేష్ చంద్ర 582, రేపల్లె వర్షిని 582, రిషితాసాయి 582, యశస్విని 582, అక్షయ 581, అక్షర 581, లక్ష్మీ తనూజ 581, దాస్యం సెరీన 580, బాలత్రిలోక్య 580, దాసరి అక్షయ 580 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత శ్రీ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ మా విద్యార్థులు ఐఐటి మెడికల్ కోచింగ్ తో పాటు స్టేట్ సిలబస్ లో కూడా అత్యున్నత ప్రతిభ కనబరిచారని తెలియజేశారు. ఇటీవల ప్రకటించిన జేఈ మెయిన్స్ ఫలితాలలో తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో వందలోపు 31 ,79, 44, 66, ర్యాంకులు సాధించారనీ తెలియచేశారు. తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థలు చక్కటి బోధనా కరికులం, షెడ్యూల్స్ కచ్చితంగా అనుసరించడం వలన ఇంతటి ఫలితాలు సాధించడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీమతి శ్రీవిద్య గారు మాట్లాడుతూ ఏ ఒలంపియాడ్ పోటీ పరీక్షల కైనా శ్రీ చైతన్య విద్యార్థులే ముందు ఉంటారని తెలిపారు. టెక్నో కరికులంలో జాతీయ అంతర్జాతీయ స్థాయి ఒలంపియాడ్ ప్రజలకు ప్రిపేర్ అవుతూ అన్ని పోటీ పరీక్షల్లోనూ విజయాలు సాధిస్తూ 10వ తరగతి ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపల్స్ అధ్యాపక బృందం అభినందించారు. ఫలితాల పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# జై బాబు, జై భీమ్, జై సంవిదాన్

- అంబేద్కర్ ఆశయ సాధనను రాజ్యాంగ పీఠికను పరిరక్షించుకునే అవసరం ఎంతైనా ఉంది
- కష్టకాలంలో పార్టీకి పనిచేసిన వారికే ప్రాధాన్యత
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ఏప్రిల్ 30(నవభూమి ప్రతినిధి):** గాంధీ అహింసవాదాన్ని, అంబేద్కర్ ఆశయ సాధనను రాజ్యాంగ పీఠికను పరిరక్షించుకునే అవసరం ఎంతైనా ఉందని భావించి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం గడపగడపకు తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన అవసరం ఎంతో ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి పట్టణంలోని ఆర్ జి గార్డెన్ లో నిర్వహించిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.పార్లమెంట్ సాక్షిగా జై భీమ్ అన్న పదాన్ని అవమానపరుస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ...రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భావించిన కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం జై బాబు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.జై బాబు,జై భీమ్, జై సంవిధాన్ రాష్ట్ర సమన్వయకర్త కీర్తిశేషులు గద్దర్ కూతురు వెన్నెలమ్మ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే సూచించారు.కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన వారికే ప్రాధాన్యత ఉంటుందని ఎవరు ఎలాంటి నిరాశ నిస్పృహలకు లోను కాకూడదని ఎమ్మెల్యే సూచించారు.కుటుంబ పార్టీలో ఉన్న చిన్న చిన్న సమస్యలు వస్తుంటాయి, పోతుంటాయి కానీ, కాంగ్రెస్ పార్టీ కుటుంబం అంతా ఒక్కటేనని ఆయన పేర్కొన్నారు.సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీపై విషప్రచారం చేసే వారికి బుద్ధి చెబుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ప్రతి పథకాలను ఇంటింటికి చేరవెయ్యాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యాపరంగా, వైద్యం పరంగా, సాగునీటిపరంగా, తాగునీటిపరంగా, వ్యవసాయపరంగా రుణమాఫీ, రైతు భరోసా, రైతు బోనస్, రోడ్ల నిర్మాణం పరంగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు లాంటి అనేక పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు.ధరణి పోర్టల్తో అందిన కాడికి భూ కబ్జాలు చేశారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి చట్టంతో ప్రతి రైతు సమస్య పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వనపర్తి నియోజకవర్గంలో ఒకేరోజు 1000 కోట్ల పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టామని మరికొద్ది రోజుల్లోనే మరో వెయ్యి కోట్ల రూపాయల అభివృద్ధి పనులను నియోజకవర్గానికి తీసుకురాబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.నిరుపేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ అహర్నిశలు పనిచేస్తుందని రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని ఆయన కోరారు.అనంతరం సభ ప్రాంగణం నుంచి భగీరథ చౌరస్తా మీదుగా వివేకానంద చౌరస్తా మీదుగా రాజీవ్ గాంధీ చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు వారు జై బాబు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం భారీ ర్యాలీని నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజు,జై బాబు,జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమ సమన్వయకర్త వెన్నెలమ్మ,జాన్ మొహమ్మద్ నసీర్,సంజీవ్ ముదిరాజ్,గౌరీ సతీష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,స్థానిక కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్,పీసీసీ సభ్యులు శంకర్ ప్రసాద్,ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు వాల్య నాయక్, జిల్లా దిశా కమిటీ సభ్యులు శంకర్ నాయక్, ధనలక్ష్మి, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు,జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దేవన్న యాదవ్,సేవాదల్ జిల్లా అధ్యక్షుడు జానకి రాముడు,మాజీ జిల్లా కార్యదర్శి తిరుపతయ్య అన్ని మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## పది ఫలితాల్లో గీతా విద్యార్థుల విజయబేరి

### విద్యార్థులను అభినందించిన గీత యాజమాన్యం



**మెదక్ ప్రతినిధి నవభూమి:** మెదక్ జిల్లా లో పదోతరగతి ఫలితాల్లో మెదక్ , మంబోజిపల్లి, నర్సాపూర్ గీతా విద్యాసంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. బుధవారం వెలువడిన ఫలితాల్లో 600 మార్కులకు గాను స్వాతీక్ గౌడ్ 585 మార్కులు, వినీల 584, సంజన 581, సుమంత్ 581 మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. నలుగురు విద్యార్థులు 580 మార్కులు, 42 మంది విద్యార్థులు 550 మార్కులు సాధించారు. సబ్జెక్టుల వారీగా తెలుగు 99, హిందీ 99, ఇంగ్లీష్ 100, గణితము 100, సైన్స్ 100, సోషల్ 99 మార్కులు సాధించి మెదక్ జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను గీతా విద్యాసంస్థల సెక్రటరీ రామాంజనేయులు, ప్రిన్సిపల్ మాధవి అభినందించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థుల పట్టుదల, క్రమశిక్షణ, ఉపాధ్యాయ బృందం కృషి వల్లే విజయానికి మూలమని కొనియాడారు. అనంతరం విద్యార్థులను అభినందించంచారు.

## దాడి చేసిన వారిని అరెస్ట్ చేయండి

### వారి తో మాకు ప్రాణహాని ఉంది

### జిల్లా ఎస్పీకి వనం సుంకయ్య ఫిర్యాదు



**మెదక్ ప్రతినిధి నవభూమి:** పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని మా కులస్తులు సుమారు ఇరవై మంది కలిసి మమ్మల్ని తీవ్రంగా రాళ్లతో దాడి చేసి గాయపరిచరాని పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినప్పటికి కొందరిని మాత్రమే అరెస్ట్ చేసి తిరిగి మా పై కేసు నమోదు చేశారాని మిగతా వారిని వెంటనే అరెస్ట్ చేసి మాకు తగు న్యాయం చేయాలనీ బుధవారం మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయం లో బాధితులు కండెల సుంకయ్య ఎస్పీ కి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సుంకయ్య మాట్లాడుతూ మా నివాసల సమీపంలో హొటల్ వద్ద టి తాగుతుండగా సుమారు ఇరవై మంది ఆకారణంగా పాత కక్షలు దృష్టిలో పెట్టుకొని రాళ్లతో దాడికి పాల్పడినట్లు తెలిపారు. కావున వారి పేర్లు జిల్లా ఎస్పీకీ రాతపూర్వకంగా పిర్యాదులో పేర్కొనట్లు వెల్లడించారు.

## మాతా శిశు ఆసుపత్రికి సింగరేణి నీళ్లు

### పెద్ద మనసు చాటుకున్న ఏరియా జిఎం

**కొత్తగూడెం ఏప్రిల్ 30 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం ఏరియాలోని త్రీ ఇంక్లైన్ మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి నందు ఉన్న ఆర్ఓ ప్లాంట్ కు త్రాగునీటి సదుపాయాన్ని సింగరేణి కొత్తగూడెం ఏరియా జి ఎం షాలేం రాజు కల్పించారు.త్రీ ఇంక్లైన్ మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి లో ఆర్ఓ ప్లాంటుకు త్రాగు నీటి కోసం ఏర్పాటుచేసిన బోరు నుండి వస్తున్న నీటి ద్వారా తరచుగా ఆర్ఓ ప్లాంట్ పాడవుతుందని, సింగరేణి నీరు సరఫరా చేయాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కోరారు. సానుకూలంగా స్పందించిన కొత్తగూడెం ఏరియా జిఎం త్రాగునీటి పైప్ లైన్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దాదాపు రూ.లక్ష ఖర్చు తో రామవరం ఏరియాలోని పంజాబ్ గడ్డ నుండి సింగరేణి మంచి నీటి పైప్ లైన్ ఏర్పాటు చేసింది. పైప్ లైన్ పనులను త్వరితగతిన పూర్తిచేసిన ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఆయన బృందాన్ని జి ఎం అభినందించారు.

